జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 14 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

# ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో

మిగతా 2 లో...

- నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు
- రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల

## అభివృద్ధి పనుల్లో ఖమ్మంను...

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**రఘునాథపాలెం మండలం, ప్రజాజ్యోతి:** రఘునాథపాలెం మండలం పలు గ్రామాలలో శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి


మిగతా 2 లో...





## భూ భారతి చట్టం ద్వారా

# భూ సమస్యల పరిష్కారం



- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో

మిగతా 2 లో...

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో

# బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో

మిగతా 2 లో...

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి

(మొదటి పేజీ తరువాయి...)
జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం



(మొదటి పేజీ తరువాయి...)
సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కారమవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్నసందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

- **హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తడికమళ్ళ యోబు.**



**సత్తుపల్లి జూన్12(ప్రజాజ్యోతి):** సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న వాచ్మెన్,పేషంట్ కేర్, పారిశుద్ధ కార్మికులకు గత 5 నెలలుగా వేతనాలు చెల్లికి చెల్లించటం లేదని వారి సమస్యలని హాస్పటల్ సూపరెంటెంట్ అయిన డాక్టర్ వెంకటేశ్వర ను కలిసి శుక్రవారం వినతి పత్రం అందించారు.నిరుపేదలు కాబట్టి వీలైనంత త్వరగా వారి సమస్యలు తీర్చాలని కోరారు. అనంతరం హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తడికమల యోబు మాట్లాడుతూ జీతాలు చెల్లించకుండా వర్కర్స్ ఇబ్బంది పెట్టవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు, యశోద,రమణ,లక్ష్మి, రమ్య,రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను... ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

(మొదటి పేజీ తరువాయి...)
కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.

కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు



సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణచంద్ర రావు, హనుమంతరావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)
రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు.2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదును పెంచాలి

- కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి




**పాలేరు జూన్13 ప్రజా జ్యోతి** విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. మండలంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారన్నారు. అదే స్ఫూర్తితో ఈ నెల 19 వరకు బడిబాట నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. గత ఏడాదికంటే అధికంగా పాఠశాలలో నమోదు పెంచిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీళ్లచెర్వు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాస రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల ఐఐటి ర్యాంకర్లను అభినందించి సత్కరించిన ఐటీడీఏ పీవో రాహుల్






**రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు దేశంలో వివిధ ప్రముఖ కళాశాలలో ఐఐటి ఎన్ఐటి సీట్లను సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థులను ఖమ్మం మరియు కొత్తగూడెం గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణ కుమారి ఐటీడీఏ పీవో రాహుల్ దృష్టికి తీసుకెళ్లగా విద్యార్థులను అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామిని భద్రాచలం ఐ టి డి ఏ కి ప్రత్యేకంగా ఆహ్వానించి విద్యార్థులను ఘనంగా అభినందించి సత్కరించారు వీరిలో కె మన్యం ఐఐటీ రూకి, పి.ప్రశాంత్ హైదరాబాద్, పి.విఘ్నేశ్వర్,డి చరణ్ ఆర్ సందీప్ వారణాసి,ఎం.రామ్ చరణ్, ఆర్ భాను కుమార్ ధన్ బాద్ లలో వివిధ ఇంజనీరింగ్ శాఖలలో ఐఐటీ సీట్లను మరియు ఎం ప్రకాష్ రాజ్ అలహాబాద్ ,ఎం గణేష్ జంషెడ్ పూర్ ,బి సిద్ధు ,బి వాసు అగర్తల లో ఎన్ఐటి సీట్లను సాధించి సన్మానం పొందారు. ఈ సందర్భంగా పిఓ రాహుల్ మాట్లాడుతూ రాష్ట్రం లో మారుమూల గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు పేదరికంను జయిస్తూనే వచ్చిన అవకాశాల్ని అందిపుచ్చుకొని కార్పొరేట్ కళాశాలలకు దీటుగా గురుకులంలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశంలో ప్రముఖ ఐఐటి కళాశాలలో ఇంజనీరింగ్ లో చేరడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఇందుకు కృషిచేసిన కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామిని వైస్ ప్రిన్సిపాల్స్ మిట్టపల్లి నరసింహారావు, మాలోత్ శ్రీనివాసుని ప్రత్యేకంగా ప్రశంసించారు. అధ్యాపకులు శివ శంకరాచారి సత్యనారాయణ హరీష్, రమేష్ వెంకట్ రెడ్డి ప్రవీణ్ రమ్య ఏసోబులను ఇలానే స్ఫూర్తిదాయకంగా పని చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణకుమారి కూడా పాల్గొని అభినందించారు.

## మత్స్య పరిశోధన కేంద్రంలో విజయవంతంగా ముగిసిన శిక్షణ తరగతులు

- ముఖ్య అతిథిగా జిల్లా మత్స్యశాఖ అధికారి పి. శివ ప్రసాద్




**పాలేరు జూన్ 13 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్యకారులకు జరుగుతున్న " చేపల పట్టుబడి, ప్యాకేజింగ్, నిల్వ రవాణా పద్ధతులు అను అంశంపై పాలేరు మత్స్య పరిశోధన కేంద్రంలో 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పి. శివప్రసాద్ జిల్లా మత్స్య శాఖ అధికారి ఖమ్మం మాట్లాడుతూ ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని మన తెలంగాణ మత్స్య రైతులు నేర్చుకొని మత్స్యరంగంలో అన్ని రకాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.శ్రీ ఎం. వెంకటేశ్వర్లు జిల్లా మత్స్య సహకార సొసైటీ చీఫ్ ప్రమోటర్ మాట్లాడుతూ ఈ పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఎంతో శ్రమకూర్చి, నిబద్ధతతో ఒక ప్రణాళికబద్ధంగా ఈ కార్యక్రమాలను రూపొందించి మన తెలంగాణ మత్స్య రైతులను మత్స్యకారులను చేపల పెంపకంలో ఎంతో ధైర్యంగా ముందుకు సాగేలా చేస్తున్నారని తెలిపారు. కాబట్టి మీరు ఇక్కడ నేర్చుకున్నా ప్రతి అంశాన్నిమీ అభివృద్ధికై వాడుకోవాలని కోరారు. డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, పరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం మాట్లాడుతూ మన తెలంగాణ మత్స్య రైతులు చేపల పట్టుబడి, నిల్వతో పాటు చేపలతో తయారయ్యే విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి కూడా తెలుసుకొని, వాటి తయారీని నేర్చుకొని, దాన్ని ఒక వ్యాపారంగా మార్చుకొని తమ తమ జీవితాల్లో ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క రైతు చేపల పట్టుబడి, ప్యాకేజింగ్ నిల్వ పద్ధతులలో మంచి నైపుణ్యం సాధించి ముందుకు సాగాలని కోరారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త పాలేరు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రైతులకు అందిస్తున్న వివిధ రకాల ప్రభుత్వ పథకాల గురించి మత్స్య రైతులకు లోతైన అవగాహన కల్పించారు. ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెల్లో, మత్స్య పరిశోధనా స్థానం, పాలేరు మాట్లాడుతూ చేపల చెరువులలో" సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి వాటి యొక్క నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ మరియు నాస్పాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన "రిపోర్ట్ ఫిష్ డిసీజ్ యాప్" గురించి లంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. పి. వెంకటేశ్వర్లు, ఫిషరీస్ ఎక్స్పర్ట్, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు "మత్స్య మరియు మత్స్య ఉత్పత్తుల మార్కెటింగ్ పద్ధతుల మాట్లాడుతూ సరఫరా గొలుసు పద్ధతులు,విలువ ఆధారిత గొలుసు పద్ధతుల గురించి తెలుపుతూఔరగొలుసు ఆధారిత పద్ధతులలో అవలంబిస్తున్న వివిధ మార్కెటింగ్ చానల్స్, వాటి యొక్క లాభనష్టాల గురించి మరియు మత్స్య రంగంలో అవలంబిస్తున్న వివిధ రకాల అధునాతన మార్కెటింగ్ పద్ధతుల గురించి తెలంగాణ మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో మత్స్య సహకార సంఘాలు విజయవంతంగా నిర్వహిస్తున్న మత్స్య ఆధారిత మార్కెటింగ్ విధానాలను మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.చివరిగా ప్రశంసపత్రాలను మత్స్య రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజాంబాద్, నాగర్ కర్నూల్, సూర్యాపేట మెదక్, కరీంనగర్, ఆసిఫాబాద్, వరంగల్, జనగం సిరిసిల్ల జిల్లా ప్రతి 09 నుంచి మత్స్యకారులు సుమారు 30 మది ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడి నుండి ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల చేరిక

- జల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



**తిరుమలాయపాలెం, జూన్ 13, ప్రజా జ్యోతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు అంగన్వాడి స్కూలు నుండి ప్రాథమిక విద్యాలయంలోకి ప్రవేశిస్తున్న నూతన విద్యార్థులందరికీ స్వాగతం పలుకుతూ వారిని పాఠశాలలో చేర్చుకున్నారు. వారికి యూనిఫామ్, పలక, బలపములు, పుస్తకములు, నోట్ బుక్స్, తదితర విద్యా పరికరాలను అందజేసినారు. తదనంతరం వారికి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమక్షంలో ఐదు సంవత్సరాలు నిండి అంగన్వాడీ నుండి వచ్చిన పిల్లలకు ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారా రాజేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి సత్యనారాయణమ్మ, అండ్ స్టాఫ్, ఏపీపీసి మద్దెల రాణి, అంగన్వాడి టీచర్లు మలుసూరమ్మ, పద్మ, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తులు సమర్పించాలి

- మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి



**పాలేరు జూన్ 13 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలో కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. వానకాలం 2025–26 సంవత్సరానికి సంబంధించి 05.06.2025 నాటికి భూభారతి లో (ధరణి) పాస్ బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులని, అట్టి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ , బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ మరియు అప్లికేషన్ ఫామ్ సమర్పించాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**కారేపల్లి, జూన్13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో శనివారం కారేపల్లి టౌను, రామలింగాపురం ఏరియాలో ఉదయం 9: 30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ట్రాన్స్కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కారేపల్లి క్రాస్ రోడ్ లోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద ఆయన మాట్లాడుతూ కారేపల్లి 33/11 కేవీ సబ్స్టేషన్ నందు 11 కెవి కారేపల్లి టౌన్ ఫీడర్ లో లైన్ మరమ్మతులు , చెట్టు కొమ్మలు కొట్టడం కార్యక్రమం వలన కారేపల్లి టౌను , రామలింగాపురం ఏరియాలో విద్యుత్తు అంతరాయం కలుగుతుందని తెలిపారు .కావునా ఆ రెండు ప్రాంతాల్లో ఉండే విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.

# పి హెచ్ సి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు

**తిరుమలాయపాలెం, జూన్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు. ఈ సందర్భంగా శుక్రవారం తెట్టెలపాడు, జల్లెపల్లి గ్రామాలలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. డాక్టర్ కే అవినాష్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలోని ఉన్నటువంటి గ్రామాలలో వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించటం జరుగుతుంది. గత సంవత్సరం ఎక్కువగా విష జ్వరాలు ప్రబలిన




గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికలో భాగంగా హై రిస్క్ గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలలో ప్రత్యేకమైన వైద్య శిబిరాలు ఈరోజు నిర్వహించడం జరిగింది ముందస్తుగా తెట్టెలపాడు, జల్లెపల్లి గ్రామాలలో గత సంవత్సరం ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లుగా గుర్తించి ముందస్తు జాగ్రత్తగా ఈ రెండు గ్రామాలలో ఈరోజు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది అని తెలియజేశారు. జల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు నందు 430 కుటుంబాలు ఉండగా 1654 మంది జనాభా ఉండగా అందులో ఈరోజు ఈ కార్యక్రమానికి హాజరైన వారి సంఖ్య 71 మందికి ఓపి నిర్వహించగా ఎన్ సి డి పర్సన్స్ 21 మంది, సహజ జ్వరాలతో నలుగురు, మలేరియా, ఆర్ డి టి నలుగురు, బిఎస్ శాంపిల్స్ నలుగురికి మైనర్ హెల్మెట్రీస్ 12 మంది, ఏ ఆర్ ఐ జీరో, డెంగ్యూ టెస్ట్ నలుగురికి చేయగా ఆ నలుగురికి కూడా నెగెటివిటీ రావటం జరిగింది. అట్లాగే తెట్టెలపాడు గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు నందు 439 గృహాలలో 1972 గ్రామంలో జనాభా ఉండగా ఈరోజు నిర్వహించిన హెల్త్ క్యాంప్ నందు 46 మంది పాల్గొన్నారు, ఎవరికి కూడా ఎలాంటి విషజ్వరాలు లేకపోవడంతో చెకప్ చేసి పంపించటం జరిగింది, వారికి విష జ్వరాల పట్ల, చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దానిపై అవగాహన నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవినాష్, డి హెచ్ యు పి సింగ్, హెచ్ ఈ ఓ రామయ్య, హెచ్ ఇ ఓ మానస, పి హెచ్ ఎన్ వినయ్ కుమారి, ఏ ఎన్ ఎం రచ్చ సీత, ఆశా వర్కర్స్, సిబ్బంది అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## పిండిప్రోలు జూనియర్ కళాశాల ప్రవేశాలపై ప్రత్యేక సమావేశం

- ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి బాబు



**తిరుమలయపాలెం, జూన్ 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి బాబు సిబ్బందితో ప్రవేశాల గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రవేశాల పెరుగుదలకు తీసుకొనవలసిన చర్యల గురించి వివరించారు. ప్రధానంగా ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, స్కాలర్షిప్ తదితర అంశాల గురించి మాట్లాడారు. కళాశాలలో గత విద్యా సంవత్సరము అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను, అధ్యాపకులను, వారి కృషిని అభినందించారు. కళాశాలకు హాజరైన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్. శ్రీనివాస్ రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలోనే ఉత్తమ ఫలితాలు

- ప్రిన్సిపాల్ నోముల విజయ కుమారి



**కారేప ల్లి, జూన్1 3 , ప్రజా జ్యోతి:** ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉత్తమ ఫలితాల కొరకు తమ అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తుందని కారేపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నోముల విజయ కుమారి అ న్నారు. శుక్రవార ం జూనియర్ కళాశాలలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తమ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మొదటి స్థానంలో నిలపడమే తమ ధ్యేయమని అన్నారు. తదనుగుణంగానే జిల్లాస్థాయిలో అత్యధిక అడ్మిషన్లను పొందిన కాలేజీగా కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందడుగు వేసిందన్నారు.ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్ నెల నుంచి తమ అధ్యాపక బృందం గ్రామాల్లో పర్యటిస్తూ తమ కాలేజీ ప్రత్యేకతలను వివరిస్తూ తల్లిదండ్రులను పిల్లలను కలవడం జరిగిందని తెలిపారు.ఈ క్రమంలోనే విద్యార్థుల యొక్క ప్రత్యేక అభిరుచికి తగినట్లుగా.. తమకు ఆసక్తి ఉన్న రంగాల్లోనే ప్రత్యేక శిక్షణను ఇచ్చి వారిని ప్రయోజకుల్ని చేయడం తమ ఉపాధ్యాయుల ప్రత్యేకత అన్నారు.ప్రతి పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధను కనబరిచి కార్పొరేట్ కళాశాలను తలదన్నేరీతిలో పోటీ పరీక్షలకు సైతం సన్నద్ధత చేయడం మా కళాశాల విశిష్టత అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉత్తీర్ణత పొందితేనే చాలు అనుకునే స్థాయి నుండి..మెరిట్ మార్కులతో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం అటు తల్లిదండ్రులకు తమ కళాశాలకు గర్వించదగ్గ విషయం అన్నారు.తాను కళాశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు విద్యార్థుల స్థితిగతులపై,వారికున్న ఆసక్తి పై ప్రతిక్షణం తమ అధ్యాపక బృందం నిరంతరం శ్రమిస్తుందని అన్నారు.విద్యార్థులను కళాశాలలో చేర్పించడం వరకు మాత్రమే తల్లిదండ్రుల బాధ్యతని,వారి కలలను సహకారం చేసే బాధ్యత తమ అధ్యాపక బృందానిదని అన్నారు.కళాశాల అభివృద్ధిలో భాగంగా వర్షాకాలంలో కళాశాల భవనం కురుస్తుండడంతో అధికారులతో మాట్లాడివైరా ఎమ్మెల్యే సహకారంతో రూ.30 లక్షల నిధులను కళాశాలకుకేటాయించుకున్నామన్నారు.సమస్యలపై స్పందిస్తూ తమ కళాశాలకు సహకరించిన వైరా ఎమ్మెల్యేకి,మండల నాయకత్వానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై కూడ ఇలాగే తమకు మద్దతుగా నిలిచి కళాశాల అభివృద్ధిలో,విద్యార్థుల పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు.

## హక్కు పత్రాలు పొందిన పోడు భూములకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వర్తింపజేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్



**పెనుబల్లి , జూన్ 13 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల పరిధిలోని బ్రహ్మాలకుంట గ్రామంలో శుక్రవారం పోడు సాగుదారుల రైతుల సమావేశం రాజినేని మంగమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాగులో ఉన్న పోడు భూముల రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు, పోడు రైతుల మీద, ఉద్యమకారుల మీద ఉన్న కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు, గిరిజనులు, ఇతర పేదలు భూమిపై పొజిషన్లో ఉన్న రైతుల జోలికి పోవడానికి వీలులేదని ప్రభుత్వం అటవీ శాఖకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ ప్రభుత్వ భూములు పంచాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలను పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలని, ఆహార భద్రత చట్టం అమలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర సెక్టోరల్ ఫెడరేషన్ల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో 2025 జులై 9న జరిగే గ్రామీణ హర్తాల్లో పాల్గొని, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు తమ గొంతు వినిపించాలని వ్యవసాయ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాజునేని మంగమ్మ, బేతి రామకృష్ణ, బోడ రామ్మీ, నల్ల బోతుల కృష్ణ, కోట సీత, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రావినూతల సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోనకల్, జూన్ 13,(ప్రజాజ్యోతి):** నేడు( శనివారం ) రావినూతల సబ్ స్టేషన్ లో ఉదయం 08 గంటల నుండి 11 గంటల వరకు సబ్స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన. సబ్స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ.టీ.మనోహర్ తెలియజేశారు.కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రలను తనిఖీ చేసిన ఎంపీడీవో అన్నపూర్ణ



**పెనుబల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో అన్నపూర్ణ శుక్రవారం పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేపట్టడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో రిజిస్టర్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో చిన్న పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే వారికి అందించే పౌష్టికాహారం గురించి వారికి తెలియజేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు సమయపాలన పాటించి ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో అన్నపూర్ణ అంగన్వాడి టీచర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష అంగన్వాడీ టీచర్లు పాల్గొనటం జరిగింది.

## దాడి ఘటనలో నలుగురిపై కేసునమోదు

**పాలేరు జూన్ 13 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ సహా ఆమె భర్త, ఇద్దరు కుమారులపై కూసుమంచి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. బాధితులు శుక్రవారం మీడియాకు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద పాత బాకీ వసూళ్లకై వెళ్లిన ఆశ వర్కర్ ఈదమ్మ సదరు వ్యక్తిపై దురుసుగా మాట్లాడుతున్న నేపథ్యంలో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. అనంతరం నాయకన్ గూడెంలో ఉన్న తన ఇద్దరు కుమారులకు రెచ్చగొట్టే ధోరణిలో చెప్పి ఒక పథకం ప్రకారం ఏపీ 39కేసీ 9126 నెంబర్ గల కారులో కత్తులు తీసుకొని ముత్యాలగూడెంలోని సదరు వ్యక్తి అద్దెకు ఉంటున్న ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆ వ్యక్తి అక్కడ లేకపోవడంతో ఇంటి తలుపులను పగలగొట్టి ఇంట్లోని సామాన్లను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. అంతటితో ఆగక సదరు వ్యక్తిని మరో ఇంట్లో వెతకగా అక్కడ కూడా లేకపోవడంతో రోడ్డుపై తారస పడ్డ ఆ వ్యక్తిని అతని భార్యని కొంతదూరం వెంబడించారు. భయభ్రాంతులకు గురైన అతను, అతని భార్య జనం ఉన్న చోటికి వెళ్లగా వారి వెంట తెచ్చుకున్న కత్తులతో దాడి చేసేందుకు ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న జనం ఆయుధాన్ని (కత్తి) లాక్కొని, ఇలా చేయడం తప్పని అడ్డుకున్నారు. ఈ ఘటనపై బాధితుని భార్య మాతంగి మమత ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ, ఆమె భర్త పెద్ద వీరభద్రం, కుమారులు ప్రవీణ్, ప్రదీప్ పై పలు సెక్షన్ల కింద (ఎఫ్ఐఆర్ నంబర్ 169/2025) పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పెనుబల్లి మండలంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





**పెనుబల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాటలో భాగంగా మండలంలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్ర మం అంగరంగ వైభవంగా నిర్వహించారు.దీనిలో భాగంగా మండల విద్యాశాఖాధికారి యస్.సత్యనారాయణ చింతగూడెం, మర్లకుంట, కందిమళ్ళవారిబంజర, గణేషునిపాడు పాఠశాలల్లో నిర్వహించిన సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి,పాఠ్యపుస్తకాలు,యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎస్ సత్యానారా యణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నాం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్, ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుచే బోధన అందిస్తున్నామని కావున తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. మోహనరావు, ప్రధానోపాధ్యాయులు నాగేంద్రరావు, ఆంథోనీ, వెంకటలక్ష్మి, బి.కుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ వర్కర్స్, సి ఆర్ పి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి తరం కాదు

- కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు



**నేలకొండపల్లి, జూన్ 13 ప్రజా జ్యోతి:** అమరల చిందించిన రక్తం నుండి పుట్టిన ఎర్రజెండాను అర్థం చేయడం ఎవరి తరం కాదని సిపిఐ కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం భైరవునిపల్లి గ్రామంలో కనకబండి సీతారాములు ఇంటి వద్ద పొలంపల్లి నారాయణ అధ్యక్షతన సిపిఐ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు..... ఎర్ర జెండా ను అంతం చేస్తామని యితర పార్టీ నాయకులు అన్నారు. ఈ రోజు వాళ్ల పార్టీ స్థితి గతులు ఏమయ్యాయో ఆలోచించుకోవాలి అని సూచించారు. ఎప్పుడైనా వాపును చూసి బలుపు అనుకోవద్దని రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరని తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలలో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వాళ్లు ప్రజల్లో ఉంటారని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో మన పార్టీ పోటీలో ఉంటుందని మరల సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేది మనమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మన పార్టీ ప్రజా సంఘాలను కూడా నిర్మాణం చేసుకొని ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని కోరారు. అనంతరం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, సహాయ కార్యదర్శిలాగా భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వేంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి తో పాటు 15మందితో కూడిన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఐ గ్రామ శాఖ సభ్యులు కనకబండి రామయ్య,మరికంటి రాములు, ఆలేటి మహేష్, కుంచం భిక్షం, చుట్టూ వెంకన్న, ముత్యాల వేంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు బోమ్మ అంతయ్య, పెద్దపాక నాగరాజు, మాతంగి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాయామం చేయండి ... మెదడుకు ఆయుష్షుని పెంచండి

- యోగ పై అవగాహన కల్పిస్తున్న యోగ మాస్టర్: రామకృష్ణ






**పెనుబల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా 16వ రోజు పెనుబల్లి ఆయుష్ విభాగానికి చెందినటువంటి యోగ ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష లు లంకాసాగర్ లో పి హెచ్ సి సిబ్బందికి, అక్కడికి వచ్చిన పేషెంట్లకు, ప్రాణాయామము, యోగ, నిద్ర టెక్నిక్స్ గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా యోగ మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు పది నిమిషాలు ఎవరైతే ప్రాణాయమం సాధన చేస్తారో వారి ఆయుష్షు పెంచుకోవచ్చు అని, వారిలో ఉన్న వత్తిడిని జయించవచ్చునని, యోగాసనాల కంటే ప్రాణాయామం ద్వారానే అధిక ఫలితాలు పొందవచ్చునని ప్రాణాయామ విశిష్టత గురించి, దాని ప్రాధాన్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి లంకసాగర్ మెడికల్ ఆఫీసర్ ని హాస్పిటల్ సిబ్బంది ని ఈనెల జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లంకాసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కిరణ్, హాస్పిటల్ సిబ్బంది, ఆయుష్ విభాగానికి చెందినటువంటి ఫార్మసిస్ట్ అఖిల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కేతినేని అన్వేష్

- అంగన్వాడీ కేంద్రానికి వాటర్ కూలర్ వితరణ




**తిరుమలాయపాలెం, జూన్ 13, ప్రజా జ్యోతి :** విదేశాల్లో స్థిరపడిన జన్మించిన గ్రామం పై మమకారం చూపడం అభినందనీయమని అంగన్వాడీ టీచర్ ఇప్పల గీత అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కేతినేని అన్వేష్ సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. పుట్టిన ఊరికి సేవ చేయాలనే తలంపుతో తన తండ్రి కేతినేని వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం అంగన్వాడీ కేంద్రం మొదటి సెంటర్ లోని చిన్నారులకు ఉపయుక్తంగా వాటర్ కూలర్ ను వితరణగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. భవిష్యత్ లో కూడా సహాయ సహకారాలు అందిస్తానని అన్వేష్ హామీ ఇచ్చారని గీత తెలిపారు. చిన్నారులతో కలిసి వాటర్ కూలర్ ను ప్రారంభించిన అనంతరం అన్వేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మలేరియా ఫీల్డ్ సిబ్బంది విధులను పరిశీలించిన మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లా మలేరియా అధికారి డా వెంకట రమణ.సిబ్బంది పని తీరుని క్షేత్రస్థాయిలో 40 వ డివిజన్ నిజాంపేట ఏరియా లో తనిఖీ చేశారు. సిబ్బంది టూర్ డైరీలను పరిశీలించారు, ఈ సందర్భములో దోమలు వ్యాప్తి చెందకుండా,తొలి దశ లోనే లార్వ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇల్లు సందర్శించి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.డివేటరింగ్,ఇంట్లో ఉన్న గాబులు, కూలర్లను, పూల కుండీలను, సంపులను, అన్నిరకాల నీరు నిల్వ ఉండే పాత్రలను పరీక్షంచి లార్వ లేకుండా చేయాలని సూచించారు.ఇంటియాజమానులకు డెంగీ, చికుంగునియా లాంటి కీటకజనిత వ్యాదుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. దోమలు పెరగకుండా డ్రైనేజీ లలో టెమిఫాస్ మందును పిచికారీ చేయాలని సూచించారు. ఈకర్యక్రమములో హెల్త్ ఇన్స్పెక్టర్ లు మొహమ్మద్ మన్నన్, ఐ. వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఫీల్ వర్కర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ
- ఇంటర్ విద్యాశాఖ అధికారులు
- టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యా సంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూ డబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు.2025–2026 విద్యాసంవత్సరానికి గాను ప్రైవేట్ ,ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు.తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రయో జనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికా రులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షు లు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు.జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.